ఆత్మగౌరవం రాజ్యాధికారం

# బహుజనులఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయండి

## బి.సి. కులాలఐక్యవేదిక, ఆంధ్రప్రదేశ్.



బహుజనులారా!

భారతదేశ రాజకీయ వ్యవస్థలో బలిపశువులు బహుజనులు. 1947సం॥లో స్వాతంత్రం వచ్చినది. 1950 సం॥ రాజ్యాంగం అమలులోనికి వచ్చినప్పటి నుండి పరిపాలనలో మార్పు తప్పా, ప్రజలజీవనవిధానంలో మార్పు ఆశించనంత మేరకు రాలేదు. కారణం రాజ్యంగం ప్రకారం ఏ ఒక్క అంశంలో కూడా ఇంతవరకు పాలన కొనసాగలేదు. దీని వలన దేశంలో కులవ్యవస్థ బలంగా వున్న సందర్భంగా బహుజనులుగా చెప్పకొంటున్న బి.సి. 56 శాతం, ఎస్.సి 18 శాతం, ఎస్.టి, 7 శాతం, మైనార్టీ 10 శాతం వున్న ప్రజలజీవనం చాలా దుర్లబంగా వున్నది. కారణం ఈ వర్గాలకు రావలసిన హక్కులను పొందలేక 62 సం॥రాలుగా అగ్రకులపాలకులు ఈ దేశాన్ని పరిపాలించడం ఒక కారణం అయితే. రాష్ట్రంలో శూద్రకులాలు అయిన రెడ్డి, కమ్మ, వెలమలు పాలకులుగా కొనసాగి వీరు కూడా అగ్రకులబావజాలాన్ని అనుకరిస్తూ బి.సి, ఎస్.టి, ఎస్.సి, మైనార్టీలు అన్ని రంగాలలో అణచివేయడం జరిగినది.

ఆంధ్రప్రదేశ్ నందు రెడ్లు, కమ్మలు, వెలమలపాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందినదా? అంటే వీరు మాత్రం అభివృద్ధి చెందిన మాట వాస్తవం కాదా! వీరు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందినట్లే! అనేది వారి వాదన. రాష్ట్రంలో వారి శాతం పరిశీలించితే రెడ్లు 4 శాతం, కమ్ములు 2 శాతం, వెలములు 0.5 శాతం అంటే రాష్ట్ర జనాభా 8 కోట్ల, 46 లక్షల, 36 వేలు వున్నది. ఈ సంఖ్యలు రెడ్లు 32 లక్షలమంది, కమ్మలు 16 లక్షలమంది, వెలమలు 5 లక్షలమంది జనాభాగా వున్నారు. ఇది ఈ రాష్ట్రంలో వీరి సంఖ్యా బలం, శూద్ర, అతిశూద్రులుగా, పిలవబడుచున్న బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీల, జనాభాలో బి.సి. లు 56 శాతం అంటే 4 కోట్ల 50 లక్షలు, ఎస్.సి. లు 18 శాతం అంటే 1 కోటి 60 లక్షలు, ఎస్.టి. లు 7 శాతం అంటే 60 లక్షలు, మైనార్టీలు 10 శాతం అంటే 1 కోటి జనాభాగా వున్నారు. అంటే బి.సి. ఎస్.సి, ఎస్.టి మైనార్టీలు, కలిపి ఈ రాష్ట్రంలో 7 కోట్ల 60 లక్షలజనాభా వున్నట్లు గణాంకాలు చెప్పతున్నాయి; ఇది నగ్నసత్యం. కాని ఈ జనాభాకు రాష్ట్రంలో ఏరంగంలో ఎంత వాటా ఉన్నది అనేది కూడా మనం గమనించాల్సివుంది.

### వివిధ రంగాలయందు కులాలవారిగా వాటా

| రాజకీయ పార్టీ | నాయకత్వం | రాజకీయ పార్టీ | నాయకత్వం |
|---|---|---|---|
| **టి.డి.పి** | **కమ్మ** | **బి.జె.పి** | **రెడ్డి, వెలమ, కమ్మ** |
| **సి.పి.ఐ** | **కమ్మ** | **బి.ఎస్.పి** | **ఎస్.సి** |
| **సి.పి.ఎం.** | **కమ్మ** | **కాంగ్రెస్** | **రెడ్డి, బి.సి** |
| **లోక్‌సత్తా** | **కమ్మ** | **యం.ఐ.యం** | **మైనార్టీ** |
| **వై.ఎస్.ఆర్. కాంగ్రెస్** | **రెడ్డి** | | |

అంటే 2 శాతం వున్న కమ్మవారు నాలుగు పార్టీలకు నాయకత్వం వహించగా, 4 శాతం వున్న రెడ్లు రెండు పార్టీలకు నాయకత్వం వహిస్తున్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి కూడా వీరి చేతిలో వున్నది. మరి బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీలు, 91 శాతం వున్నారు. ఎన్ని పార్టీలకు నాయకత్వం వహిస్తున్నారు? అనేది గమనించాలి. ఇంక **ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఇప్పటివరకు అంటే 1952 నుండి 2011 వరకు ఒక బి.సి. లేరు. ఒక మైనార్టీ లేరు. ఒక గిరిజనుడు లేడు.** ఎస్.సిలు మాత్రం 2 సంవత్సరాలు మాత్రమే వున్నారు. ఇది మన రాష్ట్ర రాజకీయ చరిత్ర. కేవలం 2 శాతం, 4 శాతం, 0.5 శాతం వున్న కులాలు మాత్రమే ఈ రంగాలయందు 90 శాతం వాటా పొందుతున్నారు. 91 శాతం వున్న వారి వాట 5 శాతం మాత్రమే, మిగతా శాతం అగ్రవర్ణాలుగా పిలవబడుచున్న, అగ్రకులాలు అంటే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శాతం 2.5 వారి వాటా 5 శాతం వనరులను ఆక్రమించుకొన్నారు. అంటే రాష్ట్రంలో సారవంతమైన భూములు 6.5 శాతం వున్న రెడ్లు, కమ్మలు, వెలమలచేతిలో 60 శాతం భూములు వున్నాయి. సినీరంగం నందు 99 శాతం వారిదే, పరిశ్రమలు 90 శాతం వీరివే, గనులు 90 శాతం వీరివే, ప్రైవేటు, కార్పోరేట్, విద్యాసంస్థలు, వైద్య సంస్థలు 90 శాతం వారివే. కాంట్రాక్టర్లు 90 శాతం వీరివే. పత్రికలు, టి.వి. ఛానల్లు మొత్తం వీరివే. ఒక పత్రికా మాత్రం బి.సి చేతిలో వున్నది. దీని ప్రభావం నామ మాత్రమే. ఇది వాస్తవం కాదా! దీనినే వీరు అభివృద్ధిగా చెప్పకొంటున్నారు. దీనిలో బి.సి., ఎస్.సి, ఎస్.టి, మైనార్టీలవాటా ఎంత వున్నది? జనాభా ఎంత? అభివృద్ధిలో వీరి వాటా ఎక్కడ మనం గమనించాలి.

# రాజ్యాంగం ఏమి చెప్పుచున్నది. పాలకులు ఏమి చేస్తున్నది మనం గమనించాలి?

1950 జనవరి 26 నుండి రాజ్యాంగం మనకు అమలు అయినప్పటి నుంచి రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో వున్న ప్రతి మనిషికి కుల, మతాలకు సంబంధం లేకుండా అందరికి సమానమైన వాటా వుండాలనేది రాజ్యాంగం చెప్పుతున్నది. కాని పాలకులు ఎవరు? వీరు ఎవరి ప్రయోజనాలకోసం పాలనకొనసాగించినారు అనేది మనం గమనించాలి. ఎవరు అయితే ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నారో వారి కులం బలపడినది వాస్తవం కాదా!. ఈ రోజు రాష్ట్రంలో వున్న సంపద అంతయు కూడా పాలకులచేతిలో ఉన్నదనేది వాస్తవం కాదా! వీరు పరిపాలనలో కొనసాగడానికి కారణం బి.సి., ఎస్.సి, ఎస్.టి, మైనార్టీలు అనేది అక్షర సత్యం. వీరికి వున్న ఓట్లు ఎన్ని? వీరు అధికారంలో వున్నది, ఎన్ని సంవత్సరాలఅనేది మనం గమనిస్తే రాష్ట్ర జనాభాలో 6.5 శాతం వున్నవారు 60 సంవత్సరాలుగా ముఖ్యమంత్రులుగా కొనసాగడం వలన రాష్ట్రంలోని ఆదాయ మార్గాలన్నీ వీరు అస్తగతం చేసుకొన్నది వాస్తవం కాదా? అంటే రాజ్యాంగాన్ని మన పాలకులు గౌరవించడం జరిగిందా? ఆచరించడం జరిగినాదా? మనం గమనించాలి. ఇలాంటి తరుణంలో మనం ఎలా అభివృద్ధి చెందుతామా అనేదే ఒక ప్రశ్న? అంటే రాజకీయ పార్టీలు, సంపద, భూములు, పరిశ్రమలు మనవి కావు. పత్రికలు టి.వి. ఛానల్లు మనవి కావు? సినిమా రంగంలో మనవాటా అసలు లేదు. ఉన్నత ఉద్యోగాలయందు కూడా మన వాటా చాలా తక్కువగా వున్నది? కాంట్రాక్టులు, గనులు మనవి కావు, మనం వున్నది ఎక్కడ అంటే పారిశుద్ధ్య కార్మికులు, అటెండర్లు, పోలీసు కానిస్టేబుల్స్, టీచర్లు, భూములను కౌలుకు చేసే, కౌలుదారులు గాను, పరిశ్రమలయందు పనిచేసే కార్మికులగాను, గనులయందు పనిచేసే కార్మికులు కాంట్రాక్టు యజమానులదగ్గర పనిచేసే మేస్త్రీలుగాను, రాజకీయ పార్టీలజెండాలను మోసే కార్యకర్తలుగా, మాత్రమే మనం ఉన్నామనేది వాస్తవం. దీనివలన మనం అభివృద్ధి చెందగలమా! అనేది ఇపుడు మన ముందున్న ప్రశ్న?

ఇన్ని రంగాలను వారు ఆక్రమించడానికి కారణం మనమే అంటే బి.సి., ఎస్.సి, ఎస్.టి, మైనార్టీలు అనేది మనం గుర్తుంచుకోవాల్సి వుంది. అంటే ఎట్లా అనేది మన ప్రశ్న? ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో గ్రామ పంచాయితీ మెంబరు మొదలుకొని పార్లమెంటు మెంబరు వరకు ఎన్నుకోవడానికి 5 సం॥రాలఒక్కసారి సాధారణ ఎన్నికలు నిర్వహించడం జరుగుచున్నది. ఈ ఎన్నికలయందు ఎవరు పోటీ చేస్తున్నారు? సర్పంచులుగాను, మండలపరిషత్ సభ్యులుగాను, యం.ఎల్.సి.లుగాను, జిల్లా పరిషత్ సభ్యులుగాను, యం.ఎల్.ఎలుగాను, యం.పి.లుగాను పోటీ చేస్తున్నది ఎవరు? అనేది మనం గమనించినట్లయితే ఇప్పటి వరకు మనం ఓట్లు వేసి ఎన్నుకొన్నది 6.5 శాతం వున్న రెడ్లు, కమ్మలు, వెలమలు అనేది మనం గమనించాలి. వీరు ఎన్నికయిన తరువాత వారి అభివృద్ధి, వారి కులం అభివృద్ధి, గురించి ఆలోచించడం వలన, ఈ రాష్ట్రంలో వున్న సంపదను అంతయు వారు ఆక్రమించుకోవడం జరిగినది వీరు ఎన్నికైన తరువాత వారు గెలవడానికి కారణం అయినవారిని అంటే బి.సి, ఎస్.సి, ఎస్.టి., మైనార్టీలు ఓట్లు వేసిన వారిని తీరిక లేకుండా దోచుకోవడం జరిగినది. దోచుకున్న వారిని యేమనాలి? అంటే మనం ఓట్లు వేసి మనం మనకు వున్న హక్కులను, అభివృద్ధిని ఆత్మాభిమానాన్ని ఈ వర్గాలకు తాకట్టు పెట్టడం వలన అన్నీ కోల్పోవడం జరిగినది. అంటే ఒక సారి మన ఓటును ఎవరికి వేయాలో తెలియకపోవడం మనం చేసుకొన్న పాపం. ఆ ఓటు ద్వారానే అగ్రకులాలు దక్కించుకొన్న అధికారాన్ని ఇప్పటికి ఈ రాష్ట్రాన్ని దోచుకోవడం కోసం ఉపయోగించడం జరుగుచున్నది. ఇది ఇంకా కొనసాగడం జరుగుతూ వుంది. అంటే మనం ఆలోచించాలి.

వీరి దోపిడిని అరికట్టడానికి మనం ఆత్మగౌరవంతో ముందుకు వెళ్ళాలి? అనేది బి.సి. కులాలఐక్యవేదిక బహుజనులను సూటిగా ప్రశ్నిస్తూ ఈ యాత్రను చేపట్టడం జరుగుచున్నది. ఇన్ని అనర్ధాలకు కారణం మనం వేసే ఓటు ద్వారానే మనం సర్వం కోల్పోతున్నాం అందుకే ఇన్ని కష్టాలు ఎదుర్కొంటున్నాం. ఇన్ని సమస్యలనుండి మనం బయట పడాలంటే ఈ రోజు మన పిల్లలకు మంచి విద్య కావాలన్నా, మెరుగైన వైద్యం కావాలన్నా మంచి ఉద్యోగం పొందాలన్నా నిరుద్యోగ సమస్య తీరాలన్నా, పేద, మధ్యతరగతి బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ ప్రజలసమస్యలు తీరాలన్నా, ప్రభుత్వాన్ని నడిపేసారథి మన వర్గం వాడు కావాలి అనేది మన ఆలోచన? ఈ రోజు రాష్ట్రంలో ఒక దోపిడి పాలన కొనసాగుచున్నది. ఈ పాపంలో ప్రధాన రాజకీయపార్టీలఅన్నింటికి భాగం ఉన్నది. గత 10సం॥రాలుగ లక్షలకోట్లు ప్రజలసంపదను కొద్దిమంది వ్యక్తులు దోచుకుంటూ, ప్రజలజీవితాలను దుర్లభం చేస్తూ, సామాన్య మానవుని జీవితం ప్రశ్నార్ధకంగా తయారు చేశారు. పేదవాడు మరింత పేదవాడుగా తయారు అవుతున్నాడు, ధనికులు మరింత ధనికులుగా మారుచున్నారు. వీరు ప్రజలసంపదను దోచుకోవడమే ప్రధాన కారణం, అంటే ప్రజలకు దక్కాల్సిన సంక్షేమ పథకాలు, వనరులు, ప్రకృతి సంపదను, ప్రయివేటు, కార్పొరేటు, విద్యా, వైద్యం పేరుతో ప్రజలను దోచుకొంటూ పరిపాలన అనేది కేవలం కొద్దిమంది ప్రయోజనాలకోసమే తప్పా, పూలే, అంబేద్కర్ ఆలోచన విధానంతో ఎక్కడ పరిపాలన కొనసాగుచున్నది. ఇంకా చాలా సమస్యలు మన ముందు వున్నాయి. కాని భవిష్యత్తులో మనం బలపడితే వాటి గురించి, చర్చించడం జరుగును.

ఈ సమస్యలపరిష్కారానికి ఒక్కటే మార్గం ప్రతి బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ, బహుజన సోదర, సోదరీమణులు ఆత్మగౌరవంతో జీవించినప్పుడే మన ప్రగతి సాధ్యం. దీనికోసం బి.సి. కులాలఐక్యవేదిక చేపట్టే బహుజనులఆత్మగౌరవ యాత్రలో పాల్గొని, తమ ఉద్యమానికి ఊపిరిపోయవలసినదిగా కోరుచున్నాము.

**మా రిజర్వేషన్లు మీకు ఇస్తాం - మీకున్న అధికారం సంపద మాకు ఇస్తారా ?**



ఉద్యమాభివందనాలతో

# బి.సి. కులాల ఐక్యవేదిక,

ఆంధ్రప్రదేశ్

జి. నాగరాజు
M.S.W., B.Ed., B.L., (Ph.D.,)
రాష్ట్ర అధ్యక్షులు, బి.సి. కులాల ఐక్యవేదిక
సెల్ : 91777 98899

www.bctimes.org